### బేస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై
## సామ్‌సంగ్ గో సేవ్ టుడే ప్రచారం

విశాఖపట్నం,అకోబర్ 3 (ఆంధ్రప్రభ): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈ పండుగ సీజన్లో వినియోగదారులకు రూ.21000 వరకు ఆదాను అందించే బెస్పోక్ ఏఐఎయిర్ కండిషనర్లపై గో సేవ్ టుడే ప్రచారాన్ని ఈరోజు ప్రకటించింది. జీఎస్టీ రేటు తగ్గింపులు, మెరుగైన వారంటీ ప్రయోజనాలు, మరియు ఇంధన ఆదా అనే మూడు స్తంభాలపై నిర్మించబడిన గో సేవ్ టుడే ప్రచారం, ఈ పండుగ సీజన్లో వినియోగదారులకు సాటిలేని విలువను అందిస్తుంది. గో సేవ్ టుడే ప్రచారంలో భాగంగా, కస్టమర్లు ప్రీమియం బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ల కొనుగోలుపై ప్రత్యేకమైన 5-5-50 ఆఫర్ను పొందుతారు సెప్టెంబర్ 22 మరియు నవంబర్ 10, 2025 మధ్య 50 రోజుల వ్యవధిలో కొనుగోలు చేస్తే, ఇప్పటికే ఉన్న 5 సంవత్సరాల సమగ్ర వారంటీకి అదనంగా 5 నెలల అదనపు సమగ్ర వారంటీ లభిస్తుంది. బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ కస్టమర్లు రూ. 3800 వరకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం, రూ. 1500 విలువైన ఉచిత ఇన్స్టాలేషన్, మరియు రూ. 4000 వరకు బ్యాంక్ క్యాష్బ్యాక్ను కూడా పొందుతారు, ఇది ఈ పండుగ సీజన్లో కుటుంబాలు స్మార్టర్, మరింత ఇంధన-సమర్థవంతమైన బెస్పోక్ ఏఐఏసిలను ఇంటికి తీసుకురావడానికి సరైన సమయంగా నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## వీఎంఆర్డీఏలో గాంధీ జయంతి



విశాఖపట్నం, అక్టోబర్ 3(ఆంధ్రప్రభ): మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలవూలలు వేసి చేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ అహింసా మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యము సిద్ధించేలా చేసిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. విభిన్న మతాలు, సంస్కృతుల సమ్మేళనమైన భారతదేశం ఇప్పటికీ ఐక్యంగా, పటిష్టంగా ఉందంటే అది ఆయన చలవే అని కొనియాడారు. అదేవిధంగా పొట్టివాడినైనా తాను చాలా గట్టివాడినని పాకిస్తాన్ పై యుద్ధ విజయం తరువాత ప్రపంచానికి చాటి చెప్పిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆయన 1964లో దేశానికి ప్రధాని అయ్యాక ఆహార సంక్షోభం వచ్చిందని ఆయన జై కిసాన్ అని హరిత విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు.ఆహార ఉత్పత్తిలో మిగులు సాధించి ఎగుమతులు చేస్తున్నామన్నారు. 1965 ఆగస్టులో పాకిస్తాన్‌తో యుద్ధం వస్తే విజయవంతంగా ఎదుర్కొని శత్రుమూకలని లాహోర్ దాకా తరిమి కొట్టారని తద్వారా ఈ రెంటివల్ల దేశానికి జై జవాన్, జైకిసాన్ అన్నది శాశ్వత నినాదంగా బహుళ ప్రాచుర్యం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ అవార్డుకు ఎంవీపీ రైతుబజార్ ఎంపిక




సిరిపురం, అక్టోబర్ 3(ఆంధ్ర ప్రభ): నగరంలోనిఎంవీపీ కాలనీ రైతుబజార్ స్వచ్ఛభారత్ అవార్డ్‌కు ఎంపికైంది. విశాఖ నగరంలోని ఎంవీపీ కాలనీ రైతు బజార్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రైతు బజార్ అవార్డుకు ఎంపిక చేసిందని ఎంవీపీ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె.వరహాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆస్పత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్సు స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానం చేయనున్న ఈ అవార్డులకు తమ రైతు బజార్ ను ఎంపిక చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విజయవాడలో ఈనెల 6వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2025 ప్రధానం చేయనున్నారన్నారు. మొత్తం 21 కేటగిరీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రకటించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లాల్లో 1257 అవార్డులు బహుకరించనున్నారన్నారు. వీటిలో భాగంగా విశాఖ జిల్లాకు 7 స్టేట్ లెవెల్ అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. వాటిలో ఎంవీపీ రైతు బజార్‌కు కూడా స్వచ్ఛ రైతు బజార్ అవార్డు రావడం మార్కెటింగ్ శాఖాధికారులకు సంతోషంగా ఉందన్నారు. రైతు బజార్లో ఉన్నటువంటి మొక్కలకు ప్రత్యేక ఆకృతితో పెయింటింగ్స్ వేయడం వల్ల అవి ఎంతో ఆకర్షణగా ఉన్నాయని వీటి కోసం తాము చాలా కృషి చేశామన్నారు.

# ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై కమిషనర్ అసహనం

### సాగర్‌నగర్ సీవరేజ్ పంపుహౌస్ పరిశీలించిన కమిషనర్ కేతన్ గార్గ్



సాగర్ నగర్, అక్టోబర్ 3 (ఆంధ్ర ప్రభ ): మురికి కాలుల నిర్వహన పై జీవీఎంసీ కమిషన్ కేతన్ గార్గ్ అసహనం వ్యక్తం చేశారు. కాలువలలోని వ్యర్థాలు బీచ్‌లో కలవకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-2, 8వ వార్డుల్లోని సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్ ప్లాంట్‌ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజుతో కలిసి పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కాలువలలోని వ్యర్థాలు బీచ్‌లో కలవకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి చోట కాలువలలోని వ్యర్థాలు నేరుగా బీచ్‌లో కలుస్తున్నాయని, కాలువలకు స్క్రీనింగ్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆరా తీస్తూ,సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్‌ను ఆనుకుని వెళ్తున్న ప్రధాన కాలువలో మురుగునీరు పంప్ హౌస్ లోనికి రాకుండా నేరుగా కాలువలోని వ్యర్థాలుతో కలిసి బీచ్ లో కలుస్తుండడం గమనించి, సహాయక ఇంజనీరు శ్రీనివాసరావు పై కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగర్ నగర్ ప్రధాన కాలువ వద్ద వెంటనే స్క్రీన్లను ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాలని వాటర్ సప్లై ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ పల్లమ రాజును ఆదేశించారు. బీచ్‌లో కలుస్తున్న 24 కాలువలను ఇంజనీరింగ్ అధికారులందరూ వెంటనే పరిశీలించాలని, అన్ని కాలువలను అప్పు ఘర్ ఎస్.టి.పి కి అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. గుర్తించిన కాలువలలో డీసిల్టేషన్ చేయుట, స్క్రీన్లు ఏర్పాటు చేయుట, అవసరమగు పైప్ లైన్లు వేయుటకు ప్రణాళికా యుతంగా వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రధాన కాలువలతో పారుతున్న మురుగు నీరు మాత్రమే బీచ్‌లో పోయే విధంగా చూడాలని, వ్యర్థాలు బీచ్‌లో కలవకుండా స్క్రీనింగ్లు కాలువలల వద్ద ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు కాలువలలో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్ ప్లాంట్ పనితీరును పరిశీలించి మురుగు నీరు పంపు హౌస్‌లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ సరిగా పంపు జరిగే చర్యలు చేపట్టాలని సహాయక ఇంజనీర్ శ్రీనివాసరావుకు కమిషనర్ ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ రవికుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఏడుకొండలు, సుధాకర్, సహాయక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టులో అంబుజా సిమెంట్స్ పర్యావరణ అనుకూల గ్రైండింగ్ యూనిట్

విశాఖపట్నం, (ఆంధ్రప్రభ): అదానీ పోర్ట్‌ఫోలియోలో భాగమైన అంబుజా సిమెంట్స్ లిమిటెడ్, తమ అత్యాధునిక సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ను అదానీ గంగవరం పోర్టు పారిశ్రామిక ఎస్టేట్లో ఏర్పాటు చేయనుంది. ఈ వ్యూహాత్మక అభివృద్ధి అదానీ గ్రూప్ పోర్ట్ ఆధారిత పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ఒక మూలస్తంభంగా నిలుస్తుందని, ఇది పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూనే స్థిరమైన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించే రీతిలో తీర్చిదిద్దబడిందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. దాదాపు 8 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ యూనిట్, పోర్ట్ ఎంపిక చేసిన పారిశ్రామిక జోన్లో ఉన్నందున కొత్తగా భూ సేకరణ అవసరం లేకుండా అభివృద్ధి చేస్తారన్నారు. బాధ్యతాయుతమైన భూ వినియోగం , ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ ప్లానింగ్ పట్ల గ్రూప్ యొక్క నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ గ్రైండింగ్ యూనిట్ పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రూపొందించబడుతోందని, ఇది సమీపంలోని ఉక్కు, విద్యుత్ ప్లాంట్ల నుండి స్లాగ్, ఫ్లై యాష్ వంటి పారిశ్రామిక ఉప ఉత్పత్తులను ఉపయోగించుకుంటుందని తెలిపారు. క్లింకర్, జిప్సం వంటి కీలక ముడి పదార్థాలు రైలు, సముద్ర మార్గాల ద్వారా రవాణా చేస్తారని, ఇవి పర్యావరణపరంగా అనుకూలమైన సరుకు రవాణా పద్ధతులు, కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తాయన్నారు. తక్కువ పర్యావరణ పాదముద్ర కారణంగా ఆరెంజ్ కేటగిరీ ప్రాజెక్ట్‌గా వర్గీకరించిన ఈ ప్లాంట్ ఇంధన దహనం లేదా రసాయన ప్రాసెసింగ్ లేకుండా పని చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో మరో కీలకమైన, ఆకర్షణీయమైన అంశం, నీటి సంరక్షణ. ఈ యూనిట్ కనీస నీటి వినియోగం మాత్రమే చేసేలా రూపొందించారని, నీటి వ్యర్థాలు లేకుండా ఇది పనిచేస్తుందన్నారు. లాజిస్టిక్స్ కేంద్రంగా గంగవరం పాత్రను పునరుద్ఘాటిస్తోంది. ఈ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల ఆశయాలు, అంబుజా జాతీయ వృద్ధి వ్యూహంతో సమలేఖనం చేసినట్టు తెలిపారు.

## కాపులుప్పాడ వుడా లే అవుట్ విక్రయాల ప్రారంభం

విశాఖపట్నం, (ఆంధ్రప్రభ): కాపులుప్పాడ వద్ద అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో నివాస స్థలాలు విక్రయాలు ప్రారంభమైనట్టు వీఎంఆర్‌డీఏ చైర్మన్ విశ్వనాథన్ తెలిపారు. ఈ లేఅవుట్ ఐటీ హిల్స్‌కు దగ్గరగా ఉండడం, ప్రభుత్వం ప్రకటించిన డేటా సెంటర్లకు సమీపాన ఉండడం అదనపు ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ లేఅవుట్‌లోని స్థలాల విక్రయం,కేటాయింపు కేవలం ఆక్షన్ ప్రక్రియలో మాత్రమే జరుగుతుందన్నారు. ప్రకటించిన అప్సెట్ ధర నుంచి వేలం ప్రారంభమగునని, ఆక్షన్ లేకుండా స్థలాల కేటాయింపు ఉండదని దీనిని కొనుగోలుదారులు గమనించాలని కమిషనర్ విశ్వనాథన్ తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517846 | శ్రీశైలపు వి వెంకట శ్రీ సాయి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.

విశాఖపట్నం శాఖ: డోర్ నెం.45-75-6/1 మరియు 45-57-6/2, ఫ్లాట్ నెం.22, 3వ అంతస్తు, శ్రీకృష్ణ ఆర్కేడ్, నర్సింహానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-530024. జిల్లా: విశాఖపట్నం, ఎ.ఓ : తూములూరి జయేంద్ర భాస్కర్, మొబైల్ నెం.: 9885511243

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా SARFAESI ACT 2002 యొక్క నిబంధనల క్రింద అమ్మకం కొరకు ఆస్తి**

దిగువ ఇవ్వబడిన ఆస్తులు ("హామీగల ఆస్తి") యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI ACT 2002) యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది. హామీగల బకాయిలు రాబట్టుట కొరకు SARFAESI ACT క్రింద పైన పేర్కొన్న హామీగల ఆస్తిపై ఆసక్తిగల వ్యక్తుల నుండి అమ్మకం ప్రతిపాదనను అధీకృత అధికారి స్వీకరించారు. ఇప్పుడు, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 నిబంధనలలో ప్రైవేట్ ఒప్పందం ద్వారా పైన తెలిపిన సదరు ఆస్తి అమ్మకం కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఖాతా యొక్క వివరాలు దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత / సహరుణగ్రహీత పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | రిజర్వు ధర (ఆర్‌పి) | మొత్తం చెల్లించ వలసిన బకాయి | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్ 19400002370 విశాఖపట్నం శాఖ) కీ॥శే॥ శ్రీనివాసు గండేపల్లి (చట్టబద్ధ వారసుల ద్వారా ప్రాతినిధ్యం వహించబడినది) (రుణగ్రహీత) గండేపల్లి సుగుణ (సహ రుణగ్రహీత) | 16-02-2023 ₹ 20,10,306.00 | ₹ 22,00,000.00 (ఇరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే) | 29-09-2025 ₹ 29,19,758.00 | లాసన్స్ బే కాలనీ, పట్టా నెం.23, టౌన్ సర్వే నెం. 37/4 కలిగి, పెదవాల్తేర్ గ్రామం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విశాఖపట్నం వద్దగల డోర్ నెం.4-37-6, అసెస్‌మెంట్ నెం. 34000880 కలిగిన ఫ్లింత్ ఏరియా 300 చ.అ.లు, గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి ఇంటితోపాటు స్థల విస్తీర్ణం 79.99 చ.గ.లు లేదా 66.88 చ.మీ.లు (ఉత్తరం వైపు) పూర్తిగా. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: 60 అడుగుల రోడ్డు తరువాత "ఎ" వాటా ఆస్తి, పడమర: టి.కొండలరావునకు చెందిన ఆర్‌సిసి ఇల్లు, ఉత్తరం: "ఎ" పార్ట్ ఆస్తి, దక్షిణం: 3 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి. |

అధీకృత అధికారి 'ఎక్కడ ఎలా ఉన్నది అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అందులో ఏది ఉంటే అది' ప్రాతిపదికన హామీగల ఆస్తి అమ్మకం కొరకు వేలం నిర్వహిస్తారు. సదరు ఆస్తిపై పెండింగ్‌లో ఉన్న ఏవేని బకాయిల కొరకు ఎహెచ్ఎఫ్ఎల్ వారు బాధ్యత వహించరు. దీనికి సంబంధించి ఏ కారణం చూపకుండానే ప్రతిపాదన అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు మరియు అమ్మకం హామీగల రుణదాత నిర్ధారణకు లోబడి ఉంటుంది. ప్రతిపాదిత కొనుగోలుదారుని యొక్క ఆఫరు అంగీకరించిన మీదట అతను / ఆమె వెంటనే బయానా సొమ్ము ధరావతు సర్దుబాటుతో సహా అంగీకరించిన ధర యొక్క 25 శాతాన్ని జమచేయవలసి ఉన్నది మరియు మిగిలిన మొత్తం హామీగల రుణదాతచే ఆఫరు అంగీకరించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు కొనుగోలుదారు చెల్లించాలి. ప్రతిపాదిత కొనుగోలుదారు నిర్దేశించిన సమయంలోపు అతను /ఆమె మిగిలిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైన ఎడల ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడును మరియు దాని ప్రకారం ఆస్తి తిరిగి విక్రయించబడును. యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహరుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్ (లు) ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన/ఛార్జ్ చేయబడిన పైన పేర్కొన్న స్థిరాస్తికి సంబంధించి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) హామీగల రుణదాత యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనతకు సంబంధించి 'ఎక్కడ ఎలా ఉన్నది అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అందులో ఏది ఉంటే అది' ప్రాతిపదికన విక్రయించబడును మరియు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌నకు బాకీఉన్న మొత్తం వేలం అమ్మకం తేదీకి ముందు పూర్తిగా చెల్లించిన వేలం నిలిపివేయబడునని SARFAESI ACT 2002 క్రింద ఇది 15 రోజుల అమ్మకపు నోటీసుగా కూడా ఉండగలదు.

వేలం కొరకు నిర్ణయించిన తేది 24-10-2025

ప్రదేశం : విశాఖపట్నం

తేది : 04-10-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్